
కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 19, జూన్ 2025 16 పేజీలు







వేములవాడలో వేగంగా

## రోడ్డు విస్తరణ పనులు



16వ పేజీలో...












# మావోయిస్టులకు మరో బిగ్ షాక్..

## బంద్ నేపథ్యంలో అలజడి

**మారేడుమిల్లి అటవి ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్**

కేంద్రకమిటీ సభ్యుడు గాజర్ల రవి ఆలియాస్ గణేష్ మృతి

**అగ్రనేత చలపతి భార్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యురాలు అరుణ**

మరో దళ సభ్యురాలు అంజు



2వ పేజీలో...










# కాంగ్రెస్ హయంలో సెటిల్‌మెంట్‌లకు అడ్డాగా పోలీస్ స్టేషన్‌లు

- ◆ సివిల్ మ్యాటర్‌లో దూరి పోలీసులు అరాచకాలు సృష్టిస్తున్నారు
- ◆ కాంగ్రెస్ నేత భూమి కబ్జా చేయడం..

ఉల్టా కేసు పెట్టి వేదించడంతోనే కుంటయ్య ఆత్మహత్య

- ◆బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

సిరిసిల్ల బ్యూరో, జూన్ 18, ప్రభాతవార్త ః



కాంగ్రెస్ హయంలో సెటిల్ మెంట్‌లకు అడ్డాగా పోలీస్ స్టేషన్‌లు మారాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు ఆరోపించారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదు చేస్తే ఉల్టా తమ పార్టీ నాయకుడు కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. సివిల్ మ్యాటర్‌లో దూరి పోలీసులు సెటిల్మెంట్‌లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నేత భూమిని కబ్జా చేయడంతో ఆత్మహత్య చేసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి కర్కబోయిన కుంటయ్య కుటుంబ సభ్యులను జిల్లా ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తే అది చేయడాన్నే డ్యూటీగా బావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపెట్టమని తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నాయకులు ఎవరు కూడ ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదని కెటిఆర్ ద్వజమెత్తారు. మొన్న ఏసిబి విచారణ జరుగుతున్నపుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి మనసు కకావికలమైందన్నారు. రాజకీయ నాయకులు అంటే అందరు ఏదేదో ఊహించుకుంటున్నారని బయటకి గంభీరంగా కనిపించినా లోపల దుఃఖాన్ని దాచుకుని ఓ వైపు ప్రజల కోసం పని చేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో



తీవ్ర ఒత్తిడి గురవుతారన్నారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడ ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన తెలిపారు. ఆత్మహత్య యత్నం విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో నిబద్దత కల నాయకుడు, నిఖార్సైన గులాభి సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు వారి పెళ్లీళ్ల ఇతర సమస్యలను అన్నింటికి తానే బాద్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని కెటిఆర్ భరోసా ఇచ్చారు. ఈ రోజు కుంటయ్యకు జరిగింది రేపు మరోకరికి జరగొచ్చని ఈ అరాచాకాలను ప్రభుత్వం అదుపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందని కెటిఆర్ తెలిపారు కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని కెటిఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, రాష్ట్ర నాయకులు బొల్లి రామ్మోహన్ నాయకులు గజభీంకార్ రాజన్న , మాట్ల మదు, అక్కరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### 133.8 కిలోల గంజాయి దగ్ధం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో స్వాధీనం చేసుకున్న 133.8 కిలోల గంజాయిని బుధవారం ధ్వంసం చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో ఉన్న వెంకటరమణ ఇన్సినేటర్‌లో పోలీస్ కమీషనర్ సమక్షంలో డ్రగ్ డిస్పోసల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ గంజాయిని దహనం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు వేణుగోపాల్, విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు పుల్లయ్య, సంజీవ్, రజినీకాంత్, అలాగే ఇన్సినరేటర్ ప్లాంట్ కు చెందిన తిరుపతి, ప్రభాకర్ రెడ్డిలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జగిత్యాల జిల్లా వాసి ఇజ్రాయిల్‌లో మృతి

- బాంబుల శబ్దం గుండెపోటుతో రవీందర్ మృతి
- మృతదేహాన్ని త్వరగా తెప్పించాలి
- కుటుంబ సభ్యులు వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇజ్రాయెల్‌ఇరాన్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతున్న ప్రదేశంలో తీవ్రంగా బాంబుల శబ్దం రావడంతో గుండెపోటుతో ఇజ్రాయిల్‌లో జగిత్యాల పట్టణానికి చెందిన రేవెల్ల రవీందర్ మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.. బతుకుదెరువు కోసం ఇజ్రాయెల్ వెళ్లిన రవీందర్ బాంబుల శబ్దం ఎక్కువ కావడం గుండెపోటు వచ్చి మృతి చెందాడు... ఇజ్రాయిల్ నుండి తన మిత్రుల ద్వారా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందటంతో ఇంటి వద్ద కన్నీరు మున్నీరు అవుతున్నారు... ఇప్పటికే ఇజ్రాయెల్‌ఇరాన్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో విమాన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి.. దీంతో రవీందర్ కుటుంబ సభ్యులు ఆయన మృతదేహం కోసం ఆందోళన చెందుతున్నారు. పేదరిక కుటుంబం కాగా బతుకు దెరువు కోసం అప్పులు చేసి ఇజ్రాయెల్ వెళ్లాడు. చేసిన అప్పులు కూడా తీర్చుకోకపోవడం అకస్మాత్తుగా మృతి చెందడంతో అప్పులు ఎలా తీర్చాలి అంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇజ్రాయిల్ లో మృతి చెందటంతో అతని నీ చివరి చూపు చూసుకునేందుకు కుటుంబ సభ్యులు ఎదిరి చూస్తున్నారు.. ప్రభుత్వం మృత దేహాన్ని త్వరగా తెప్పించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు..

### ఉప్పల్‌లో నగల దొంగతనం

#### - పోలీసుల విచారణ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో నివసిస్తున్న 70 ఏళ్ల సముద్రాల మల్లమ్మ భర్త రాయమల్లు అనే మహిళ ఇంట్లో జరిగిన నగల దొంగతనం ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. వివరాల ప్రకారం.... గుర్తు తెలియని వ్యక్తి బాధితురాలి ఇంటి చుట్టూ తిరుగుతూ ఇంటి కిరాయి కావాలని అడిగి అడ్వాన్స్ రూ. 500 ఇచ్చి రాత్రి 9 గంటలకు వచ్చి ఇంటి సామానులు వస్తున్నాయని నమ్మించి, రాత్రి 12 గంటలకు మంచినీళ్లు అడిగి, నీళ్లు ఇచ్చే క్రమంలో బాధితురాలి మెడలో ఉన్న పుస్తెలుతాడు, నల్లపూసల గొలుసు లాక్కొని వెళ్లాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులు అన్ని కోణాల నుండి విచారణ జరుపుతూ నిందితుడిని గుర్తించడానికి ప్రయత్నిస్తున్నారు. సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, కాజిపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, క్రైమ్ అడిషనల్ డిసిపి బోనాల కిషన్, క్రైమ్ ఏసిపి సదయ్యలు ఘటనా స్థలాన్ని సందర్శించి, కేసు చేధించడానికి తగు సూచనలు ఇచ్చారు. పోలీసులు విచారణ కొనసాగిస్తూ దొంగను పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.



## బిసి రిజర్వేషన్ లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- ◆బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

ముసిపట్ల లక్ష్మీనారాయణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తూ, జీవో జారీ చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసి పట్ల లక్ష్మీ మ్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ ను ఆమోదింప చేయడం హర్షనియమే కానీ ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల హాలో అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పై నెట్టేసి, బీసీలకు మొండి ఖిచేయి ఖి చూపించి, స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సరికాదని పేర్కొన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోవచ్చు బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి, ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేయాలని, లేదంటే స్థానిక ఎన్నికలను నిలిపివేయాలని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు చట్టబద్ధత కోసం యుద్ధ ప్రాతిపదికన కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, కేంద్రం కూడా సానుకూలంగా స్పందించి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ మ్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల యూత్ కోఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భార్యతో గొడవపడి కెనాల్ లో దూకిన భర్త

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కుటుంబ విషయంలో భార్యతో, ఆమె కుటుంబ సభ్యులతో గొడవపడి కోపోద్రిక్తుడైన భర్త ఆవేశంతో పక్కనే ఉన్న హుజురాబాద్ కాకతీయ కెనాల్ లో దూకాడు. వివరాలలోకి వెళితే నల్గొండ జిల్లా నకిరేకల్ కు చెందిన శివరాత్రి సైదులు (26) గత కొంత కాలంగా హుజురాబాద్ లో బావులు తవ్వే దాని కోసం హుజురాబాద్ లో నివాసం ఉంటున్నాడు. ఇటీవల కుటుంబ విషయంలో సైదులు భార్యతో గొడవపడ్డాడు. భార్యాభర్తల గొడవ గురించి తెలుసుకున్న భార్య సోదరుడు వచ్చి బెదిరించడంతో సైదులు కోపోద్రుక్తుడై సమీపంలోని కెనాల్లో దూకాడు. సమాచారం అందుకున్న ఫైర్, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. కెనాల్లో దూకి అపస్మారక స్థితిలో ఉన్న యువకుడిని స్థానికుల సహాయంతో బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితునికి తీవ్ర గాయాలయ్యాయి.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

ఎండపల్లి,ప్రభాతవార్త:



చేసిన అప్పులు ఎలా తీర్చాలో అని మదన పడుతూ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది, ఎస్సై ఉమాసాగర్ తెలిపిన కథనం మేరకు మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక సుధాకర్ (28) అనే యువకుడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడని, అతనికి అదే గ్రామానికి చెందిన యువతి తో వివాహం కాగా వివాహ సమయంలో 3 లక్షల వరకు అప్పు అయిందని, గతంలో తను భూమి కొనుగోలు చేయగా 08 లక్షల వరకు అప్పు కాగా చేసిన అప్పులు ఎలా తీర్చాలనీ తరచూ మదన పడేవాడని తెలిపారు. బుధవారం తెల్లవారుజామున తన ఇంట్లో ఉరివేసుకొగా గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ధర్మారంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడి వైద్యుల సూచన మేరకు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని అన్నారు. మృతుని తండ్రి పత్తిపాక శంకరయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉపాధి హామీ, పారిశుద్ధ్య పనులపై సమీక్ష సమావేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ, పారిశుద్ధ్య పనులపై జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి మదన్ మోహన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఉపాది హామీ పనులను క్వాలిటీగా నిర్వహిస్తూ, కూలీలకు గరిష్ట వేతనం పొందేలా పని కల్పించాలని, కార్యదర్శులు గ్రామాలలో పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు సమయస్ఫూర్తితో నిర్వహిస్తూ, ప్రజల నుండి వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి ప్రజలకు జవాబుదారిగా ఉండాలని ఆదేశించారు. ఎంపిడిఓ వోదెల రామకృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబందించిన పనులను ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ లబ్దిదారుల సమన్వయంతో ఇండ్లు త్వరగా చేపట్టి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కృపాకర్, ఎపిఓ మమత, లక్ష్మణ్, ఈసీ మాస్టర్ ట్రైనర్, ఎస్బిఎం చిరంజీవి,15 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టిఏలు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవుతున్న దృష్ట్యా పలు సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కోరుట్ల పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు . అనంతరం ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన అల్వాల వినోద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, డిఈఈ, ఏఈ లతో పాటు ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## వృద్ధుల కేసుల పరిష్కారానికి టాస్కా కృషి



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** వయో వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారం కోసం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కృషి చేస్తోందని రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో బుధవారం సంఘ కార్యాలయంలో ప్రపంచ వయోది ,కులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా 16 మంది విశిష్ట వయో వృద్ధులను సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తల్లి దండ్రులను నిరాదరణకు గురి చేస్తే 3 నెలలకు పైగా జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫో ద్దీన్ , సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువకుని రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




కోరుట్ల పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కథలపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన మూటపెల్లి రాజు అనే యువతికి అత్యవసరంగా రక్తం అవసరం అయ్యింది. విషయం తెలుసుకున్న కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు వెంటనే స్పందించి సమాచారం ఇవ్వగా సేవాదల్ ఉపాధ్యక్షుడు వెగ్యారపు అభిషేక్ జగిత్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి తమ రక్తాన్ని 14 వ సారి దానం చేశారు. ఈ సందర్భంగా రక్త దానం చేసిన అభిషేక్ ను పేషేంట్ బంధువులు, డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు అభినందించారు.

## మాస్టర్ ప్లాన్ ప్రకారం హద్దులు కేటాయించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని మెట్పల్లి రోడ్ లో గల 7, 23 వార్డు పరిధిలో గల జాతీయ రహదారి వెంట 2 వందల ఫీట్లు కోరుట్ల మాస్టర్ ప్లాన్ ప్రకారం హద్దులు కేటాయించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు మధ్య నుండి కుడి ఎడమ దిక్కుల్లో 100 ఫీట్ల లో హద్దులు కేటాయించాలని, 100 ఫీట్ల లోపు ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిత్తారి ఆనంద్, ఫహీం, గెల్లే గంగాధర్ పాల్గొన్నారు.

## కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ కలిసిన తహసిల్దార్లు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ను కోరుట్ల లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో కోరుట్ల మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కృష్ణ చైతన్య, మల్లాపూర్ మండల నూతన తహసీల్దార్ రమేష్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

## కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్, సీఎంఆర్ చెక్కులు పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోరుట్ల పట్టణానికి, మండలానికి చెందిన లబ్ధిదారులకు కోటి ఏడు లక్షల పన్నెండు వేల నాలుగు వందల పన్నెండు రూపాయల విలువ గల 107 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులతో పాటుకోరుట్ల పట్టణ, మండలానికి చెందిన పది లక్షల యాభై నాలుగు వేల రూపాయల విలువగల 37 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ నాయకులు చీటీ వెంకటరావు, ఫహీమ్, అతిక్, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి :

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మేడిపల్లి మండలం కట్ల కుంట గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, తహసిల్దార్ మునీందర్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు.పదవ తరగతి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠ్యాంశం బోధన ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు బోధించేటప్పుడు తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని జిల్లా కలెక్టర్ విద్యా బోధన ను గమనించారు. పాఠశాల విషయాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు.వంటగది సామాగ్రి పప్పు, దినుసులు, వంట నూనె సంబంధించినవి నాణ్యత పరిమాణాలతో ఉండాలన్నారు. పిల్లలకు మంచి భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, డిఇఓ రామ్, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**–ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ప్రయత్నం చేయాలని అన్నారు. బుధవారం జగిత్యాలలోని దేవిశ్రీ గార్డెన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మాట వాస్తవమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. జర్నలిస్టులలో ఐక్యత లోపం ఉందని, ఐఎంఏ లాగా జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.జగిత్యాలలో జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. జడ్పీ మాజీ ఛైర్మన్ దావా వసంత సురేష్, మున్సిపల్ తాజా మాజీ ఛైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు అండగా ఉండాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకు ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ రాష్ట్ర



అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ఏ మాత్రం బాగా లేదని, ఇటు యాజమాన్యాలు, అటు ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జైపాల్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల రూరల్ మాజీ జెడ్పీటీసీ మహేష్, బీ ఆర్ ఎస్ నాయకురాలు అనురాధ, సింగిల్ విండో ఛైర్మన్ పీ. మహిపాల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నక్క విజయ్ కుమార్, డిక్కీ జిల్లా కోఆర్డినేటర్ నల్లా శ్యామ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్,వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా జరిగిన ఈ మహాసభలో పలువురు సీనియర్ జర్నలిస్టులను శాలువా, మెమొంటోతో సత్కరించారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యూనియన్ ఐడి కార్డులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, బోరగాల్ల లావణ్య, మెన్నేని శ్రీనివాస్ రావు తదితరులకు అందజేశారు.అతితులను, పత్రికేయులను యూనియన్ నాయకులు. మెమోంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఇటీవల మరణించిన పలువురు జర్నలిస్టులకు సంతాపం తెలియజేస్తూ మోనం పాటించారు.

## మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పలువురు మాజీ మంత్రులు నివాళులు అర్పించారు.జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలిసిందే. ఆయనకు ఘన నివాళులర్పించే దశదినకర్మ కార్యక్రమం హైదరాబాద్‌లోని జై ఆర్ సి కన్వెన్షన్‌లో నిర్వహించారుఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) , మాజీ మంత్రివర్యులు మరియు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం ఛైర్మన్ రాజేశం గౌడ్, మాజీ పార్లమెంటు సభ్యులు బి.వినోద్ కుమార్ , శాసన మండలి సభ్యులు శ్రవణ్ ఇతర మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాగంటి సన్నిహితులు హాజరయ్యారు.వారు మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పుష్పమాలలతో నివాళులర్పించి, ఆయన జీవితాన్ని, ప్రజాసేవను స్మరించుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కార్మిక చట్టాల సవరణ ఆపివేయాలి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

కార్మిక సంఘాల చట్టాలను సవరణ ఆపివేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జమ్మికుంట సిఐటియు మండల కమిటి సమావేశం జక్కుల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని బుక్ లేట్ ఆవిష్కరణ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపు మేరకు జూలై 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జమ్మికుంట మండల సిఐటియు కమిటి కార్మికులందరూ పాల్గొంటారని బుధవారం జరిగిన సమావేశంలో తీర్మానం చేశారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

- జిల్లా అధ్యక్షులుగా సంజీవ రాజు
- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నం కిషన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూ జే ఎఫ్) జిల్లా నూతన కార్యవర్గన్ని బుధవారం నిర్వహించిన మూడవ జిల్లా మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ద్యావర సంజీవ రాజు, జిల్లా కార్యదర్శిగా మేన్నేని రవీందర్ రావు,జిల్లా కోశాధికారిగా మేన్నేని శ్రీనివాస్ రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా ఆముద లింగారెడ్డి లతోపాటు మరో ముగ్గురు ఉపాధ్యక్షులు రాగం రమేష్,పిప్పరి శ్రీనివాస్, 5గురు సంయుక్త కార్యదర్శులు గా దూడ జీవన్, అన్వేష్, రేణికుంట శ్రీనివాస్, ఆనంతుల కాంతరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సిరిపురం శ్రీనివాస్, గోపాడి నరేందర్ రావు, చింత రోజా, బోరగల్ల లావణ్య, మాకు రాజలింగం, వేముల కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్. జైపాల్, రాష్ట్ర కౌన్సిల్సభ్యులుగా ఎన్నం కిషన్ రెడ్డి, బలిజ రాజిరెడ్డి లు ఎన్నికయ్యారు.ముఖ్య అతిథులుగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్. సంజయ్ కుమార్, మాజీ జెడ్పి ఛైర్పర్సన్ దావ వసంత సురేష్,మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ఆడువా జ్యోతి లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసి మహేష్, సింగిల్ విండో ఛైర్మన్ మహిపాల్ రెడ్డి, అనురాధలు పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్నిఐఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి,ఫెడరేషన్ జాతీయ నాయకులు పులిపలుపుల ఆనందం, రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్,వళ్ళాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ఫెడరేషన్ కార్యదర్శి కుడితాడి బాబురావు, టీవీ సూర్యం లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఎదగాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానం సాధించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశస్వి ఎంటర్ప్రైజెస్ అధినేత కోటగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రంగు గోపాల్ హాజరుకాగా ప్రధాన వక్తగా డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సేవా విభాగం సేవా భారతి ద్వారా దేశవ్యాప్తంగా 1,70,000 సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. వాల్మీకి ఆవాసం ద్వారా ఉచిత ట్యూషన్ సెంటర్లు, బాల సంస్కార కేంద్రాలు, కుట్టు శిక్షణ కేంద్రం తో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించడం ఏ ప్రభుత్వం వల్ల కూడా సాధ్యం కాదని యువత తమ నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధి కోసం ప్రయత్నించాలన్నారు. మనదేశంలో నైపుణ్యం గల యువత ఎంతో మంది ఉన్నారని వారు తమ స్టార్టప్ ల ద్వారా వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. కంప్యూటర్ దశ దాటి ప్రస్తుతం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) యుగం నడుస్తుందని ఆ దిశగా యువత తమ నైపుణ్యాలకు మరింత పదును పెట్టి జీవితము లో ఎదగాలని సూచించారు. వాల్మీకి ఆవాసం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆవాస ప్రధాన కార్యదర్శి నందెల్లి మదన్మోహన్ రావు, కమిటీ సభ్యులు అశోక్ రావు,బెజ్జంకి సంపూర్ణ చారి, ఎలగందుల కైలాసం, గౌరిశెట్టి హరీష్, శిక్షణ కేంద్రం ఇంచార్జ్ సత్యం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం రూపొందించిందని జగిత్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీనివాస్ అన్నారు బుధవారం రోజున జగిత్యాల రూరల్ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించి భూసమస్యల శాశ్వత పరిష్కరానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని అన్నారు ప్రజలు భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదు

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని,రాబోవు వర్షాకాలంలో పట్టణంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో బుధవారం ఎమ్మెల్యే సంజయ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై,అలాగే రాబోవు రోజుల్లో తీసుకోవలసిన ముందస్తు చర్యలపై అధికారులందరితో సమీక్షా సమావేశంలో చర్చించారు. ఇందులోభాగంగా ప్రధానంగా నీటి సమస్యను పరిష్కరించుటకు, 15వ ఫైనాన్స్ నిధుల కేటాయింపు, అమృత్ 2.0 లో చేపట్టబోయే పనుల గురించి చర్చించారు. అలాగే రాబోవు వర్షాకాలంలో మురికి కాలువల శుభ్రం చేయించాలని,వేంపేట రోడ్ వంతెన క్రింద వర్షం వల్ల నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని,ముందస్తుగా ప్రణాళికలు



రచించుకొని పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్,మేనేజర్ వెంకటలక్ష్మి, డీఈ నాగేశ్వర్ రావు,టిపివో రాజేంద్రప్రసాద్,ఆర్ ఓ మీర్జా అజ్మతుల్లా బెగ్,ఇంఛార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,సోమిడి శివ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారులకు తాత్కాలిక మరమ్మతులు

## మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీటి వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రహదారులకు తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ పట్టణంలో బుధవారం పలువార్డులలో పర్యటించి, లోతట్టు ప్రాంతాలు,గుంతలను గుర్తించి,భవన నిర్మాణాల నుండి వచ్చే వ్యర్థాలతో పూడ్చి వేయించారు.ఈసందర్భంగా 14 వ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..రోడ్లపై నీరు నిలిచి ఉండటం వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని,రోడ్డు పై గుంతలను డిస్మెంటల్ మట్టి వ్యర్థాలతో నింపడం జరుగుతుందని,మెరుగైన రహదారి సౌకర్యాన్ని అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈమార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం ద్వారా పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడం ద్వారా జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, వర్షాల దృష్ట్యా మీ ఇంటి చుట్టుపక్కల లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈకార్యక్రమంలో ముజీబ్,టీఎంసి సోమిడి శివ,ఎండి నిజాం, అశోక్,నరేష్,పారిశుద్ధ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## బీజేవైఎం మండల అధ్యక్షునిగా నాగరాజు

మల్లాపూర్ ,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల బీజేవైఎం అధ్యక్షునిగా మూడవసారి పందిరి నాగరాజును జిల్లా నాయకులు ఏకగ్రీవంగా బుధవారం నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పందిరి నాగరాజు మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత కోసం పాలు మార్లు అప్పటి తెరాస ప్రభుత్వం పై ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పోరాటాలు చేసి జైలు కు వెళ్లి కేసులను కూడా ఎదుర్కొని ఇప్పటి నిరుద్యోగ యువత కోసం విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న తీరును చూసి మూడవ సారి కూడా మల్లాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి నా నియామకానికి సహకరించిన నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి, మండల ఇంచార్జ్ వడ్డెపెల్లి శ్రీనన్న గారికి అలాగే మండల అధ్యక్షులు శ్రీ గోపిడి శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

## కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు

మల్లాపూర్,ప్రభాతవార్త:



పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.మల్లాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాలలో సుమారు 750 ఇండ్ల నిర్మాణానికి మంజూరు పత్రలు లబ్ధిదారులకు అందజేశారని తెలిపారు. తొందరగా ఇల్లు నిర్మాణానికి ఎవరైతే మొదలుగా గృహప్రవేశం చేస్తారో వారికి నర్సింగరావు పదివేల 11110 రూపాయలు కట్నంగా అందించని అని తెలిపారు. మల్లాపూర్ లో సాతర్ల మల్లేశ్వరి ,దేశవేని లక్ష్మి, నాగుల అనూష, కాశవత్ర లక్ష్మి, బుక్యా లలిత, అఫ్రీన్ గృహాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, డైరెక్టర్ నూతిపెల్లి రాజ్యం, వీఎస్ఎస్ చైర్మన్ సిరిపురం రవీందర్, పుండ్ర శ్రీనివాస్ రెడ్డి నాయకులు లక్ష్మారెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, ఎర్రన్న, మాట సోమయ్య, పెనుమల్ల రాజేందర్ గౌడ్, గొట్టిపర్తి రమేష్ గౌడ్, బండారి రమేష్, మరిపెల్లి మల్లయ్య, గుండ రాజేందర్, కోటగిరి ఆనంద్, లక్ష్మారెడ్డి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘానికి రూ. 10 లక్షల ప్రొసీడింగ్ అందజేత

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణం కోసం రాజ్య సభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఎంపీ నిధుల నుండి మంజూరైన రూ.10 లక్షల ప్రొసీడింగ్ కాపీని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ బుధవారం ఆత్మకూర్ గ్రామంలో సంఘ సభ్యులకు అందచేశారు.ఈసందర్భంగా నిధులు మంజూరు ఇచ్చిన ఎంపీ రవిచంద్ర,మాజీ జెడ్పిటీసీ సునీత వెంకట్ లకు మున్నూరు కాపు సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే జిల్లా అధ్యక్షుడిని సంఘ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో మెట్పల్లి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్,విజయ్ పటేల్,ఆత్మకూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు దుద్దుల తిరుపతి,కార్యవర్గం సుక్క సంజీవ్,గాండ్ల శ్రీధర్,సూర ఇస్తార్,సంఘ సభ్యులు,పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పంపిణీ చేశారు.రెండు మండలాల్లోని 41 మంది లబ్ధిదారులకు రూ.10,05,000/ల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందచేశారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అదనపు జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని వినతి

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త: జిల్లా పోర్టు పోలియో జడ్జి, హైకోర్టు జస్టిస్ కె. లక్ష్మణ్ ని హుజూరాబాద్ న్యాయవాదుల సంఘం సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి హుజూరాబాద్ లో అదనపు జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆయనతో మాట్లాడుతూ ఖాళీగా ఉన్న జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హుజూరాబాద్ కోర్టుకు రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి జిల్లా కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలను చీఫ్ జస్టిస్ కు పంపిస్తానని, వెంటనే ఖాళీగా ఉన్నటువంటి జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను భర్తీ చేస్తానని, అతి త్వరలోనే హుజూరాబాద్ కోర్టును సందర్శిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, ప్రధాన సలహాదారుడు అందె వెంకటేశ్వర్ రావు, హైకోర్టు న్యాయవాది కట్టంగూరి బుచ్చి రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాల్లో నాటిన చెట్లను నరికిన పట్టించుకోరా

,,వీర్నపల్లి ప్రభాత వార్త:

ప్రభుత్వాలు హరితహారం కార్యక్రమంలో గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమన్ని చేపట్టి గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనలను ఏర్పటు చేసి గ్రామాల్లో పచ్చదనతో పాటు మొక్కలు నాటి పర్యావరణన్ని కాపడి సంరక్షణ చేసే బాధ్యతను గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ అధికారులకు సిబ్బందికి ఉన్నప్పటికీ మండలంలోని గ్రామాల్లో నాటిన మొక్కల సంరక్షణ కొరకు ట్యాంకర్ల తో నీటిని తెచ్చి ఉపాధిపనుల్లో కూలీల చేత నీళ్ల పోసి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి చెట్లు గా తయారు అవగానే వాటిని గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండా నరికి ఆధ్వనంగా పడేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని ప్రభుత్వ కార్యక్రమాల్లో మొక్కలు నాటడం ఎందుకు చెట్లను నరికివేయడం ఎందుకు ప్రభత్వా ప్రజధనం వృధా చేయడం దేనికని అనుమతి లేకుండా చెట్లు నరికితే పంచాయతీ కార్యదర్శులు జరిమానాలు ఎందుకు విధించడం లేదని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు మం డ లంలోని గ్రావ ాల్లో న ా ట ీ సంరక్షి ంచిన చె ట్లను నరికేస్తే అ టవీ శాఖ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ అనుమతి లేకుండా చెట్లు నరికే వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టి జరిమానాలు విధించాలని ప్రజలు కోరుతున్నారు



# సిరిసిల్ల వార్త



## నీలి చిత్రాలు సెల్ ఫోన్లలో నింపి యువతను భ్రష్టుపట్టిస్తున్న కేసులో నిందితుడికి రెండేళ్ల కారాగారం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార

నీలి చిత్రాలు సెల్ ఫోన్లలో నింపి యువతను భ్రష్టుపట్టిస్తున్న కేసులో సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ మంగళవారం నిందితుడికి రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. ఈ కేసుకు సంబందించిన వివరాలను సీఐ కృష్ణ తెలిపారు. సిరిసిల్లకు చెందిన ఆడెపు రాజు, వెంకంపేటలో "ఎస్. ఆర్.ఆర్. సెల్ పాయింట్" అనే పేరుతో మొబైల్ షాప్ నడుపుతూ, కంప్యూటర్లో నీలి చిత్రాలు లోడ్ చేసి వాటిని యువత సెల్ ఫోన్లలో నింపుతూ వ్యాపారం చేసేవాడు. ఫిబ్రవరి 9, 2017న సిరిసిల్ల పోలీసులు దాడి చేసి కంప్యూటర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ముందుగా సిరిసిల్ల ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ ప్రవీణ్ 2024 ఆగస్టు 23న రాజుకు శిక్ష విధించగా, ఆ తీర్పును సవాలు చేస్తూ అతడు జిల్లా కోర్టులో అప్పీల్ చేశాడు. తుది వాదనలు విన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి , క్రింది కోర్టు తీర్పును సమర్థిస్తూ రాజుకు రెండేళ్ల జైలు శిక్ష ఖరారు చేశారు అని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ రే.కృష్ణ గారు తెలిపారు.

# కార్పొరేషన్ జ్యువలరీ దుకాణం తొలగించని అధికారులు

ముస్తాబాద్, ప్రభాత వార్త:

మండల పట్టణ స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షులు చింతోజి బాలయ్య ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సమావేశం ఏర్పాటు చేసుకొని ముస్తాబాద్ లో కార్పొరేట్ జ్యువెలరీ దుకాణంను నిలుపుదల పై చర్చించి తీసుకోవలసిన అంశాలను మాట్లాడారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చింతోజి బాలయ్య మాట్లాడుతూ మార్వాడి జువెలరీ దుకాణం ఎత్తివేయాలని ముస్తాబాద్ పట్టణ స్వర్ణకారులు రెండు నెలలుగా నిరసనలు ర్యాలీలు నిరాహార దీక్షలు చేపట్టిన అధికారులకు నాయకులకు విన్నవించిన షాపు మాత్రం యధావిధిగా నడుస్తుందని మండల పట్టణ స్వర్ణకారులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ముస్తాబాద్ పట్టణంలోని కార్పొరేట్ మార్వాడి జ్యువలరీ దుకాణం ను తొలగించాలని రెండు నెలలుగా ర్యాలీలు నిరసనలు రిలే దీక్షలు అధికారులకు వినతిలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని అన్ని పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. మార్వాడి షాపుకు ఎలాంటి అనుమతులు లేకున్నా యధావిధిగా దుకాణం కొనసాగుతుందని వెంటనే జిల్లా నాయకులు అధికారులు స్పందించి



దుకాణంను నిలుపుదల చేసేలా చర్యలు చేపట్టి స్వర్ణకారులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు చింతోజి బాలయ్య, వెంగళం శ్రీనివాస్, చింతోజ్ అమర్ రాజు సంతోష్, నాగరాజు, హనుమయ్య చారి,వెంకట్ రమణ, భాస్కర్,నరేష్ మండల స్వర్ణకారుల పాల్గొన్నారు.

# గోన్యనాయక్ తాండ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాబ్యాసం కార్యక్రమం



వీర్నపల్లి ప్రభాత వార్త

: మండలంలోని బావుసింగ్ నాయక్ తండా గ్రామం గోన్యానాయక్ తండాలోని అంగన్వాడీ కేంద్రం 6 లో బుధవారం రోజు బడిడు పిల్లలకు అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి జ్యోతి, అంగన్వాడీ ఆయా,విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు

# గ్రామ రక్షణకై నిఘా వ్యవస్థ ఏర్పాటు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని దాచారం గ్రామ రక్షణ కోసం నిఘా వ్యవస్థ సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు.గ్రామములో ఏర్పాటు చేసిన కెమెరాల ప్రారంభంతో పాటు ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షర అభ్యాసకార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం గ్రామానికి శుభ సూచకం అన్నారు. విద్యాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి చరవాణిని వదిలి విద్య వైపు దృష్టి పెడుతూ, సాంకేతికాన్ని అవసరానికి మించి ఉపయోగించకూడదన్నారు.విద్యార్థి పుస్తకంతోనే కుస్తీ పట్టాలన్నారు.అప్పుడే బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలో పదవ తరగతి మొదటి స్థానం 570 మార్కుల ఉత్తీర్ణత సాధించిన గొడుగు భావనను ఎస్ ఐ షాలువాతో సన్మానం చేశారు.



కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల నర్సింహం, విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ యాదవ్ ,మాజీ సర్పంచ్ చెప్పాల గంగాధర్,మాజీ ఎంపీటీసీ బర్ల తిరుపతి, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు భరోసా విజయోత్సవ సంబరాలు చేసిన కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్, ప్రభాతవార్త

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా విజయోత్సవ ర్యాలీ చేపట్టి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ సంక్షేమం అభివృద్ధి ముందుకు తీసుకు వెళుతూ వానకాలం పంటకు రైతుల ఖాతాలో 9000 కోట్ల రూపాయలను జమ చేసిందని అన్నారు. ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తామని. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని. బిజెపి ప్రభుత్వం దేవుళ్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందని ప్రజలకు చేసేది ఏమీ లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, పట్టణ అధ్యక్షులు రాజు, జిల్లా నాయకులు పెద్దిగారి శ్రీనివాస్, తిరుపతి ,మండల నాయకులు ఏఎంసి డైరెక్టర్లు తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు.

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం పాపయ్య పల్లె గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా తీశారు.బైండ్ల వారి ఆటపాటలతో,శివసత్తులు శిగం ఊగుతూ,యువకులు నృత్యాలు చేస్తూ పోచమ్మ తల్లి ఆలయానికి ర్యాలీగా వెళ్లి ప్రతి ఇంటి నుండి బోనం తీసి యాదవ కులస్తులు మొక్కులు సమర్పించారు.వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగా పండాలని,గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున పోచమ్మ బోనాలు తీయడం జరిగిందని యాదవ సంఘం నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# గుండె పోటుతో సెర్ప్ ఉద్యోగి మృతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలో సెర్ప్ లో క్లస్టర్ కోఆర్డినేటర్ పనిచేస్తున్న సదయ్య మంగళవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.మాన కొండూరు మండలం గట్టు దుద్దెనపెల్లికి చెందిన మృతుడు సదయ్య దాదాపు పది సంవత్సరాల నుండి మండలములో ఉద్యోగ రీత్యా సేవలు అందిస్తున్నాడు.



రహీంఖాన్ పేట క్లస్టర్ పరిధి గ్రామాలలో సేవలు అందిస్తున్న ఉద్యోగికి గత కొద్ది రోజులుగా వెన్ను పూస సమస్యతో బాధపడుతున్నారు. దీంతో పాటు షుగర్, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడటంతో గత కొద్ది రోజుల క్రితం చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం అర్ధ రాత్రి గుండెపోటుతో మరణించారని కుటుంబ సభ్యులు రోదిస్తూ పేర్కొన్నారు.మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడు సదయ్య అకాల మరణం చెందడం బాధాకరమని తోటి ఉద్యోగులు రోదిస్తూ పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని తోటి ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు.

# పటిష్టంగా ప్రోయాక్టివ్ పోలీసింగ్‌ను అమలు చేయాలి

◆ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

◆వార్షిక తనిఖీలలో భాగంగా

పెద్దపల్లి పిఎస్, సర్కిల్ ఆఫీస్ తనిఖీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త:



పటిష్టంగా ప్రోయాక్టివ్ పోలీసింగ్‌ను అమలు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సూచించారు. తద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సిపి తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌ను రామగుండం సిపి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సిపికి పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండిరగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్టులో పెండిరగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడారు. పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలికంగా పెండిరగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే పెద్దపల్లి సీఐ ఆఫీస్ తనిఖీలో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండిరగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నేరా పరిశోధన దర్యాప్తు లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాలు నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు, సిసి హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం..

◗ స్కాంలు బిఆర్ఎస్ చేస్తే..

స్కీంలు ప్రవేశపెట్టి ప్రజాదరణ

పొందుతున్నాము.. కాంగ్రెస్ నేత ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాదారణ అసెంబ్లీ ఎన్నికలలో గెలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అనేక బెదిరింపులు, అక్రమాలు, అరచకాలు చేసి హుజురాబాద్ ప్రాంత పరువు తీస్తున్నాడని, గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాంలు చేసి ప్రభుత్వాన్ని నడిపిందని, నేడు ప్రజలు స్కీంలు ప్రవేశపెట్టి, ప్రజాదరణ పొందుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం కొత్తపల్లిలోని శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయం 33వ వార్షికోత్సవం వేడుకల్లో కాంగ్రెస్ నేత ప్రణవ్ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బొద్దుల రవీందర్ కాంగ్రెస్ నేత ప్రణవ్‌కు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ప్రణవ్ మాట్లాడుతూ గతంలో సన్నిహితంగా ఉన్న గ్రానేట్ వ్యాపారి కుటుంబ సభ్యులు ఏకంగా ఎమ్మెల్యేపై కేసు పెట్టరు అంటే కౌశిక్‌రెడ్డి వారిని ఏవిధంగా అరాచకం చేసాడో ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. ఎన్నికల్లో గెలిపించకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని సెంటిమెంట్‌తో గెలిచి, ఇప్పుడు కేసు కొట్టివేయమని కోర్టుకు ఎక్కారని, న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన కౌశిక్‌రెడ్డికి బుద్దిరావడంలేదని కౌశిక్‌రెడ్డి తీరుపై కాంగ్రెస్ నేత ప్రణవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కౌశిక్‌రెడ్డి తప్పు చేసాడని ముందుస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాడన్నారు. ఇలాంటి పనులు ఇప్పటి నుండి మానుకోని నియోజకవర్గ అభివృద్ధిపై ఆలోచన చేయాలని ప్రణవ్ సూచించారు.

◗కౌశిక్‌రెడ్డి పిచ్చి బిఆర్ఎస్ నాయకులకు పట్టింది..

బిఆర్ఎస్ నాయకులు కవిత చెప్పినట్లుగా పార్టీలో దయ్యాలు ఉన్నాయని, ఆ దయ్యంలో కౌశిక్‌రెడ్డి మొదటి వరుసలో ఉంటారని, కౌశిక్‌రెడ్డి పిచ్చి బిఆర్ఎస్ నాయకులకు పట్టిందని అందుకే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, కేటిఆర్ ఇంతకుముందు కొంచం పద్దతిగా మాట్లాడేవారని, కౌశిక్‌రెడ్డి కేటిఆర్ వెంట తిరిగి ఆ పచ్చి తనకు అంటించాడని ప్రణవ్ అన్నారు. సిఎం రేవంత్ రెడ్డిపై ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని ప్రణవ్ బిఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. ప్రజా సంక్షేమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని, గడిచిన 15మాసాలలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో కాళేశ్వరం అవినీతి, ఫోన్ ట్యాపింగ్, కార్ రేసింగ్‌లో అవినీతి, గొర్ల స్కాం లాంటి ఎన్నో వాటిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాంలు చేసిందని ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు.

◗దళారులను నమ్మకండి..

అర్హులందరికి దళితబంధు అందజేస్తాం..

దళిత బంధు విషయంలో లబ్దిదారులెవరు దళారులను నమ్మి మోసపోవద్దని, గతంలో ఓట్ల కోసం మిమ్మల్ని వాడుకున్నారని, ఓట్లు లేకపోయిన నా హుజురాబాద్ ప్రజల దళితుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి దళితబంధు నిధులు విడుదలకు కృషి చేసానని ప్రణవ్ అన్నారు. స్వచ్ఛందంగా అధికారులకు మీ పత్రాలు సమర్పించి, నిధులు పొందాలని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్, మేడిపల్లి రవీందర్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:

పాలకుర్తి మండలం జిడినగర్‌లోని ఓ పంక్షన్ హాల్‌లో కల్యాణ లక్ష్మి శ్రీ, షాది ముబాకర్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే హాజరై 37,04,292 రూపాయల విలువజేసే 37 కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన



ఆరు గ్యారెంటీలతోపాటు అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పారదర్శకంగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకృతికి అనుగుణంగా సరైన కొలతలతో ఈ ఏడాది యూనిఫామ్‌లు

గోదావరిఖని, ప్రభాతవార్త:



విద్యార్థుల శరీర ఆకృతికి అనుగుణంగా సరైన కొలతల్తో ఈ ఏడాది యూనిఫామ్‌లను కుట్టించడం జరిగిందని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ అన్నారు. అశోక్ నగర్‌లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందజేసే యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గతంలో నిర్దిష్ట కొలతలతో యూనిఫామ్ లు కుట్టడం వలన కొందరి శరీర ఆకృతికి సరిపోక వదులుగా ,బిగుతుగా ఉన్నాయని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈ ఏడాది ఒక్కో విద్యార్థి కొలతను తీసుకొని కుట్టించడం జరిగిందని అన్నారు. ఈ సందర్బంగా 533 మంది విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫామ్ లను అందజేశారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, రామగుండం మండల విద్యాధికారి చంద్రయ్య, పాఠశాల హెడ్ మాస్టర్ మల్లేశం, మెప్మా టిఎంసి మోనిక, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్తులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం గర్బిణీ స్త్రీకి తప్పిన పెను ప్రమాదం..

- జిల్లా వైద్యాధికారుల ఆధేశాలు బేఖాతరు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణలు గర్బిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయాలని పలుమార్లు ఆధేశాలు చేసిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు బేఖాతరు చేస్తు ఆధేశాలకు తిలోదకాలు ఇస్తున్నారు. సర్కారు వైద్యంపై ఇప్పుడిప్పుడే ప్రజల్లో నమ్మకం ఏర్పడుతున్న తరుణంలో కొండ నాలుకకు మందువేస్తే.. ఉన్న నాలుక ఊడిపోయినట్లు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం బట్టబయలు అయింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో కొద్ది రోజుల క్రితం సౌమ్య అనే గర్బిణీకి, కుటుంబ సభ్యులు సాధారణ ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించగా, ఉమ్మనీరు ఏర్పడి సాదారణ ప్రసవం కాదని, సీజెరీయన్ చేయడం ఉత్తమం అని నిర్ణయించి, శస్త్ర చికిత్స ద్వారా డెలివరీ చేసిన తదుపరి కుట్లు వేసే చివరి దశలో చర్మాన్ని కుడుతున్నప్పుడు రెండ్లు కుట్లు వేస్తుండగా దారం నుండి సూది ఊడిపోయింది. వెంటనే వైద్య సిబ్బంది గమనించి, ఆసుపత్రిలోని థియేటర్ స్ట్రెచ్చర్‌పై చూడగా ఎక్కడ సూది కనిపించకపోవడంతో పేషంట్ శరీరంలో ఉందని అనుమానించి, ఎక్స్ రే తీయగా, ఎక్స్ రేలో సూది చర్మం కింద ఉన్నట్లు గుర్తించి, ఆ సూది సహాయంతో మిగతా కుట్లు వేసి ఆపరేషన్ పూర్తి చేసారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసుపత్రి వైద్యులపై, ఆపరేషన్ పర్యవేక్షించాల్సిన సూపరిండెంట్ సైతం బాధ్యతలను విస్మరించడం జరిగిన ఈ విషయం గమనించకపోవడం సరైంది కాదని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా, జిల్లా అధికారులు పలుమార్లు సమావేశం నిర్వహించి, సాదారణ ప్రసవాలు చేయాలని పలుమార్లు ఆధేశించిన సాదారణ ప్రసవాలు చేయకుండా సిజెరియన్ చేయడం ఏమిటని, జిల్లా అధికారుల మాటలు తమకు పట్టవా..? అని, దీనిపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని మేధావివర్గాలు, ప్రజాసంఘాల నాయకులు వేడుకుంటున్నారు. ఆపరేషన్ పూర్తి అయి తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండడం సంతోషకరమని, ఒకవేళ జరగరానిది ఏమైన జరిగితే బాధ్యత ఎవరిదని హుజురాబాద్ ప్రభుత్వ వైద్యులను పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# మత్తు పదార్థాల విక్రయిస్తే కఠిన చర్యలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని బుధవారం ఆయన వెల్లడించారు. నార్కోటిక్ జాగిలం ఖిలియోఖితో జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు.కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు, హాస్టళ్లు, అనుమానిత ఇళ్లలో ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ ఎ. శంకర్ కూడా ఈ తనిఖీల్లో పాలుపంచుకున్నారు.ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ గౌస్ ఆలం కోరారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.



## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-ఎల్ యం. డీ ఎస్సై. శ్రీకాంత్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఆదేశాల మేరకు తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల జ్యోతి బాపూలే బి. సీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు గంజాయి నిర్మూలన పై ఎల్ ఎం డీ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.చాలామంది యువత గంజాయి మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎవరైనా గంజాయి అమ్మినట్లయితే పోలీసులకు సమాచారం అందించవలసిందిగా చెప్పడం జరిగింది. అలాగే గంజాయి ని సేవించడం లేదా అమ్మినట్లయితే చట్టరీత్య చర్య తీసుకో పడుతుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటరమణ పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కేశవపట్నం ఎస్సైగా శేఖర్ రెడ్డి

శంకరపట్నం, ప్రభాతవార్త:



శంకరపట్నం మండల నూతన ఎస్సైగా బుధవారం శేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు జమ్మికుంట మండల ఎస్సై గా విధులు నిర్వహించారు. ఎస్సైగా ఉన్న కొత్తపల్లి రవిని విఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ.. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలియజేశారు.

## వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక పూజలు**

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను బుధవారం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి, శ్రీ సీతారాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే దేవాలయంలో యాగశాల నిర్వహించి ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, ఈ ఏటా సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు చేపట్టారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తులు మొ క్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదుల గట్టేపల్లిలో..బిజెపి రచ్చబండ

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఈదులగట్టేపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల శక్తి కేంద్రస్థాయి రచ్చబండ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు కంది రాజి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి పాల్గొని మాట్లాడుతూ.. 11 ఏళ్ల మోడీ పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేపట్టారని తెలిపారు. చిరు వ్యాపారుల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ముద్ర లోన్స్, సుకన్య సమృద్ధి, ఉజ్జల పథకం, అమ్మ నిధి, వంటి పథకాల గురించి గడపగడపకు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతి రాజు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మీ ్రన్ చారి, నాయకులు శీలం కుమార్ యాదవ్, గంగాదేవి శ్రీనివాస్, పిట్టల రవి, ఆరెల్లి ఐలయ్య, భూమయ్య, బిక్షపతి, ఆగయ్య, లింగయ్య, రాయమల్లు, రాజయ్య, సంఘ రవి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## బస్ స్టాండ్ సమీపంలో గంజాయి పట్టివేత

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ అవుట్ గేట్ వద్ద ఇద్దరు వ్యక్తుల నుంచి 1 కిలో 180 గ్రాముల నిషేదిత గంజాయిని పట్టుకున్నట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్ల కోటేశ్వర్ వెల్లడించారు. కొంటు అనిల్ కుమార్ (19), నీర్ల వంశీ కృష్ణ, (25 )అనే ఇద్దరు నేరస్తులు గత కొంత కాలంగా కరీంనగర్ లో గంజాయి త్రాగుటకు అలవాటు పడ్డారు. డబ్బులు సరిపోక ఎలాగైనా అధిక డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని అరకు లో గంజాయి తక్కువ ధరకు దొరుకుతుందని తెలుసుకొని అక్కడకి వెళ్లి కిలో గంజాయిని రూ.5 వేల రూపాయలకు కొనుగోలు చేశారు. కరీంనగర్ లో గంజాయి తాగే అలవాటు ఉన్న వారికీ అమ్మి అధిక లాభం సంపాదించాలనే ఉద్దేశ్యముతో గంజాయిని తీసుకొని ట్రైన్ లో వరంగల్ కి చేరుకుని అక్కడి నుంచి కరీంనగర్ కి బస్సులో రాగ బస్ స్టాండ్ అవుట్ గేటు దగ్గరలో కాపు కాసి ఉన్న పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా ఇద్దరితో పాటు గంజాయి తో ఉన్న బ్యాగ్ పట్టుకున్నారు. సంచిలో వారి వద్ద నుండి 1 కిలో 180 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్ ను స్వాధీన పరుచుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచామన్నారు. ఈ ఘటనలో చకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలు రాజన్న, శేఖర్, భాస్కర్ రెడ్డి, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ సతీష్, మహిపాల్ రెడ్డి, హరీష్ లను పోలీస్ కమిషనర్ గౌస్ అలంఅభినందించారు

# కరీంనగర్ వార్త

## ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్‌లో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్(ఐ.టి..ఓ)లో కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పలు స్థానాలను కైవసం చేసుకున్నారు. గణితంలో కె.అగస్త్య విశ్రుత్ (9వ తరగతి) రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించి నగదు బహుమతి గెలుపొందారు. అదేవిధంగా జి.ఆరుష్ రెడ్డి (6వ తరగతి), సాయిరిశిత్ జె. (8 వ తరగతి) లు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రశంసా పత్రాలు, మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన,అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, టి.యస్.వి. రమణ, హన్మంత రావు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రాము, నాగరాజు, గణిత ఉపాధ్యాయులు వీరలక్ష్మి ్ర , ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ఉద్యోగాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పి.జి కళాశాలలో ఆదివారం జరిగిన హైదరాబాద్ చెందిన హార్విన్ టెక్నాలజీస్ ప్రై.లి. కంపెని ఇంటర్వ్యూలలో సుమారు 38 మంది హజరు కాగా,అందులో 19 మంది విద్యార్థినులు బిజినెస్ డెవలప్మెంట్ ప్రాసెస్ అసోసియేట్ గా ఎంపికైయ్యారని కళాశాల కరెస్పాండెంట్ వి రవిందర్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ విద్యాబోధనతో పాటు పోటీ పరీక్షలకు కావలసిన భాషా నైపుణ్యం, అర్థమెటిక్, రీజనింగ్, వరల్ ఎబిలిటీ, పర్సనాలిటీ డెవలప్మెంట్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణిస్తున్నారని వివరించారు. వివిద దేశీయ కంపెనీలలతోపాటు, అంకుర సంస్థలలో కూడా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని, తృతీయ సంవత్సరం పరీక్షల తరువాత కూడా ప్లేస్మెంట్స్ నిర్వహిస్తున్నట్లు గా తెలిపారు. ఈ సంధర్భంగా ఎంపికైన విద్యార్థినులను కళాశాల కరెస్పాండెంట్ పుష్పగుచ్చాలతో అభినందించారు.కళాశాలలో బుధవారం జరిగిన నియమాక పత్రాల అందజేత కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, కంపనీ ప్రతినిధులు వివేక్, రామకృష్ణ, వైష్ణవి, కళాశాల ప్రిన్సిపాల్, టిపిఓ, వైస్ ప్రిన్సిపాల్స్,అధ్యాపక బృందంతో పాటుగా ఉద్యోగాలు పొందిన విద్యార్థినులు పాల్గొన్నారు..

# 80 కోట్లతో మానేరు నదిపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

**-నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలి :కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు ఏడు కోట్లతో ప్రణాళికలు**

ఓదెల, ప్రభాతవార్త:





నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.ఓదెల మండలం లోని రూపు నారాయణపేట గ్రామం వద్ద మానేరు వాగు పై 80 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మానేరు వాగుపై హై లెవెల్ వంతెన 80 కోట్లతో ప్రభుత్వం చేపట్టి పనులు ప్రారంభించిన సందర్భంగా స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వంతెన ప్రాముఖ్యత దృష్ట్యా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గుత్తేదారులకు సూచించారు.వంతెన నిర్మాణ పనులను సంబంధిత ఈఈ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు 940 మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం, 2 కిలోమీటర్ల వరకు అప్రోచ్ రోడ్డు పనులు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు.అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు కు 3 కిలోమీటర్ల మేర గ్యాప్ ఉందని, ఇక్కడ కూడా రోడ్డు వేసేందుకు 7 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే లోపు సంబంధిత రోడ్డు సిద్ధం చేస్తామని అన్నారు. రోడ్డు విస్తరణ, అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు అవసరమైన భూమి త్వరగా సేకరించేందుకు స్థానిక రైతులు సహకరించాలని, ప్రజల సహకారం ఉంటే వేగవంతంగా పనులు త్వరగా పూర్తి అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం అని అన్నారు.40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగపడుతుందని,వరంగల్ వెళ్లేందుకు 20 కిలోమీటర్ల దూరం తగ్గిపోతుందని,అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈబ్రిడ్జినిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు.ప్రజలకు లాభం జరిగే విధంగా ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు.ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందిందని అన్నారు.ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసెందుకు అనుమతించవద్దని అన్నారు.రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని,ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉంటుందని ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించిందని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని,నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇండ్లపట్టాలు అందజేసినారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారి కుటుంబసభ్యులు జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ఆర్.అండ్.బి ఈ.ఈ .భావ్ సింగ్, సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్‌రెడ్డి, తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో జి తిరుపతి, వినుపాల ప్రకాష్ రావు ,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మస్రత్ ,సింగిల్ విండో చైర్మన్ సుమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య ,మాజీ సర్పంచులు ఆకుల మహేందర్,అంకం రమేష్,పడాల పుప్పాల శంకర్ ,మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, చొప్పరి రాజయ్య ,అంబాల కొమురయ్య , ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్యకు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్

**జిల్లాకలెక్టర్ కోయశ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్ కేటాయించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చైతన్యజ్యోతి జిల్లా మహిళాసమాఖ్య సభ్యులకు డైట్ కాంట్రాక్ట్ అందించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మంథని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్, సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్యజ్యోతి జిల్లా మహిళాసమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని,ఈ కాంట్రాక్ట్ 2 సంవత్సరాల పాటు ఉంటుందని,ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతమైన నాయకత్వ నైపుణ్యాలను అలవర్చుకోవడానికి ఒక గొప్ప వేదికా శిక్షణ తరగతులు

**-సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సమర్థవంతమైన నాయకత్వ నైపుణ్యాలను అలవర్చుకోవడానికి ఒక గొప్ప వేదికా శిక్షణతరగతులు నిలుస్తున్నాయని సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య, జీఎం హెచ్‌ఆర్‌డి కార్పొరేట్ వెంకట రామిరెడ్డి అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ 2 ఏరియాలోని నర్గుండ్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్2 వ బ్యాచ్ ఇన్‌హౌస్ శిక్షణా కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య, జీఎం హెచ్‌ఆర్‌డి కార్పొరేట్ వెంకట రామిరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులకు ఈ శిక్షణ తరగతులను ఈ నెల 18 నుంచి 21 వరకు 4 రోజుల పాటు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎక్స్టర్నల్ ఫ్యాకల్టీ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్షిప్, టీం వర్క్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, గోల్స్ అచీవ్‌మెంట్ వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీ మరియు కార్మిక సంబంధాల వాతావరణంలో మానవ వనరుల ప్రాభవాన్ని పెంచే కోణంలో ఈ శిక్షణ ఫలదాయకంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజీఎం నిమ్ ఎస్‌డి.జావీద్ అక్మల్ హుస్సైనీ, ఎక్స్టర్నల్ ఫ్యాకల్టీ జగదీష్, శిక్షణ తరగతులకు వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల

జూలపల్లి,ప్రభాతవార్త:

తేదీ 18 జూన్ 2025 జూలపల్లి మండలంలోని ఇప్పటివరకు రైతు భరోసా కింద 8526 రైతులకు 57112773 రూపాయలు వారి బ్యాంక్ అకౌంట్ ఖాతాలో జమ చేయడం జరిగిందని జూలపల్లి మండల వ్యవసాయ అధికారిని టి. ప్రత్యూష ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని రెవెన్యూ గ్రామాల వారీగా చూసుకున్నట్లయితే జూలపల్లి క్లస్టర్ పరిధిలోని అబ్బాపూర్,జూలపల్లి,కుమ్మరి కుంట గ్రామాలలోని 2825 మంది రైతులకి వారి యొక్క ఖాతాలో 17425979 రూపాయలు, తేలుకుంట క్లస్టర్ పరిధిలోని తేలుకుంట,పెద్దాపూర్ గ్రామాలలో 2988 మంది రైతులకు 19465781రూపాయలు, వడ్కపూర్ క్లస్టర్ పరిధిలోని కాచాపూర్, వడ్కపూర్ గ్రామాలలోని 2713 మంది రైతులకు 20221013 రూపాయలు వారి యొక్క బ్యాంక్ అకౌంట్ లో జమ చేయడం జరిగింది.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లో సెక్రెటరియేట్‌లో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వివేక్ వెంకటస్వామిని దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. వలస కార్మికులు, కార్మికుల సంబంధించిన సమస్యలను, పెద్దపల్లి జిల్లాలో ఇటుక బట్టీలలో బడికి పంపాల్సిన కటెంలో ఇటుక బట్టీలలో పనికి పంపుతున్న ఇటుకబట్టి యాజమాన్యాలపై పెద్ద ఎత్తున చర్య తీసుకోవాలని మంత్రికి విన్నవించారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభం పొందవచ్చు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో బుధవారం వ్యవసాయంలో అధిక దిగుబడులను ఇచ్చే ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసి అర్థిక అభివృద్ధి పెంచుకోవాలని ఉద్యానశాఖ అధికారి మహేష్ పేర్కొన్నారు.కాచాపూర్ లో కళ్లెం యల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 7 ఏకరాలలో ఆయిల్ ప్లాం డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆయిల్ పామ్ పంట సాగుతో పాటు అంతర పంటలు వేసుకొని ఆధాయం పొందాలన్నారు.ఈ పంటలకు ప్రభుత్వం రైతులకి ప్రోస్సాహం అందిస్తోందన్నారు.రైతులు ముందుకు రావటం అభినందనీయం అన్నారు.ఇప్పటికే సుమరు 270 ఏకరాల్లో జూలపల్లి మండలంలో సాగు చేస్తున్నారని తెలియజేశారు.అనంతరం సాగు విధానం,తీసుకెళ్లాల్సిన జాగ్రత్తలు పంట దిగుబడి ఆంశాలపైనా వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో రాకేష్,ఆయిల్ ప్లాం ఎఫ్ ఓ హరీష్, రైతులు పాలుగొన్నారు.

## సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

గోదావరిఖని, ప్రభాతవార్త:



వంద రోజులు సమగ్ర ఆరోగ్య శిబిరాల నిర్వహణలో భాగంగా ఎన్టీపీసీ సాయిసేవా సమితిలో నిర్వహించిన సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సమగ్ర ఆరోగ్య శిబిరంలో 63 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలనుకోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.రాజమోళి, రామగుండం పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆరోగ్య అధికారి డాక్టర్ సాధిక్ పాషా,ఎంపిహెచ్‌ఈఓ నాగభూషణం,ఐసిటిసి కౌన్సెలర్ రవి,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,ల్యాబ్ టెక్నిషియన్లు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల పరిధిలోని శ్రీరాంపూర్, కునార ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సిబ్బంది,గ్రామకార్యదర్శులు తదితరులకు వ్యాధులు గురించి డాక్టర్ మహేందర్ శ్రీనివాస్ భావనలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలు నివసించే పరిసరాల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా, దోమలు పుట్టకుండా కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. జ్వరం, వాంతులు విరేచనాలు వంటివి సంభవించినపుడు సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని సూచించారు.

## డ్రగ్స్ , సైబర్ నేరాలపై అవగాహన గంగాధర.ఎస్సై.బి.వంశీ కృష్ణ

*గంగాధర,ప్రభాత వార్త..*



గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని గంగాధర ఎస్సై వంశీ కృష్ణ అన్నారు. గంగాధర మండలం నరేంద్ర విద్యాలయం లో విద్యార్థులకు మాదక ద్రావ్యల నిర్మూలన సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎక్కడైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ బానిస అయితే అనారోగ్యం బారిన పడుతారని అన్నారు. అనవసరమైన ఫోన్ కాల్స్, బంధువులు జబ్బుపడ్డారని, ఇబ్బందుల్లో ఉన్నారని ఫోన్ వస్తే నమ్మ వద్దని వెంటనే పోలీసులకు పిర్యాదు చేయాలి అన్నారు. మెసేజ్, లింక్ వంటివి ఓపెన్ చేయవద్దన్నారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఎస్సై స్వాతి, పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం, గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం కోసం బిజెపి నాయకుల ధర్నా

*గంగాధర,ప్రభాత వార్త..*



మండలం కేంద్రం లోని లక్ష్మీ ృదేవిపల్లి గ్రామంలోనూతన బ్రిజ్జి నిర్మాణం చేయాలనీ గంగాధర మండల బీజేపీ శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ధర్నా నిర్వహించారు.ఎన్నికల ముందు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లక్ష్మీ ృదేవిపల్లి బ్రిడ్జి నిర్మాణం , గెలిచిన వెంటనే నిధులు మంజూరు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గెలిచిన తరువాత ఆ హామీని మర్చిపోయారని ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారు అని ఓబీసీమోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ అన్నారు.ప్రతి సంవత్సరం వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా మారుతుంది అని ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేంటనే బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించాలి అని డిమాండ్ చేసారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, మల్యాల వినయ్ సాగర్ (జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి), జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు వినుకొండ నరసింహా రెడ్డి, గాలిపల్లి శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, సత్యనారాయణ, వినోద్ తది తరులు, వివిధ గ్రామాల ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల మండల స్థాయి ఎంపిక పోటీలు

**గంగాధర,ప్రభాత వార్త..**తెలంగాణ ప్రభుత్వం క్రీడా పాఠశాలల లో 2025 26విద్య సంనకు నాలుగో తరగతి లో ప్రవేశం నాకు గంగాధర మండల స్థాయి ఎంపిక పోటీలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు ఎత్తు,బరువు, ఫ్లెక్సి బిలిటీ ,సాటిల్ రన్,30మీటర్ల రన్,800పరుగు పంద్నెలో పోటీలు నిర్వహ్నిచి.జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు మండల ఎస్ జి ఫ్.కన్వీనర్ బాబు శ్రీనివాస్ తెలిపారు.పి డి లు టి. హరికిసాన్,ఇ.రవీందర్,పి రాజబాబు,బి కృష్ణ వేణి,పాల్గొన్నారు




## భూ సమస్యల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### కొండగట్టు ఉత్సవ సమితి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర ప్రభుత్వం రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల నివారణ కోసమే భూభారతిని ప్రవేశపెట్టారని కొండగట్టు ఉత్సవ సమితి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో మండల తహసీల్దార్ పి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూభారతి సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు గత ప్రభుత్వం ధరణి




ఏర్పాటు చేయగా చాలా లోపాలు ఉన్నాయని వాటితో భూ సమస్యలు బాగా పెరిగాయని ఏ గ్రామానికి వెళ్లిన వందల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నా యని అన్నారు భూ సమస్యలను పూర్తిస్థాయిలో తగ్గించే అందుకే ప్రభుత్వం భూ భారతిని ప్రవేశపెట్టిందని అన్నారు ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు మాజీ ఎంపీటీసీ కట్టెకోల తారా లక్ష్మణ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చుప్పా శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణారి మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

*చొప్పదండి ప్రభాతవార్త,*



తెలంగాణ ప్రజా ప్రభుత్వం లో రైతు భరోసా కింద తొమ్మిది వేల కోట్ల రూపాయలను ఏకధాటిగా విడుదల చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుమూల రేవంత్ రెడ్డి ,చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం లకు కృతజ్ఞత తెలుపుతూ చొప్పదండి మండలం కట్నపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యం లో గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈకార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ,పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య గౌడ్, ఒళ్ళాల కృష్ణహరి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ మునిగల రాజేందర్,గాజంగి రాములు, కట్టెకోల తార, ముద్దాం తిరుపతి,గుర్రం రమేష్, కదారి శంకర్, మావూరపు రాములు,బండారి అంజి, గ్రామ శాఖ అధ్యక్షులు,గన్ను సంజీవరెడ్డి,గ్రామ రైతులు,ప్రజలు,మండల నాయకులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## అధిక ఫీజులు వసూలు చేస్తే ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్



**చొప్పదండి ప్రభాతవార్త,** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో చొప్పదండి మండలంలో ముఖ్య కార్యకర్త సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ హాజరయ్యారుఈ సంద్భంగా వారు మాట్లాడుతూ.. ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ విద్యాసంస్థల్ని సీజ్ చేయాలని, ప్రభుత్వ గురుకులాలు బెస్ట్ అవలేబుల్ స్కీమ్ పాఠశాలలు మూతపడుతున్న ప్రభుత్వాన్ని నిరక్ష ్యల్లి చేస్తుందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకపోతే మంత్రులను అడ్డుకుంటామని, విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డు, ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంకెప్పుడు ఇస్తారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మచ్చ పవన్ కళ్యాణ్, రామ్, రేవంత్, ప్రశాంత్, శ్రీకాంత్, కృష్ణ, రఘు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## సంయుక్త టిబి వైద్య శిబిరం

*చొప్పదండి ప్రభాతవార్త,*



చొప్పదండి పట్టణంలోని పద్మశాలి భవనంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సంయుక్త టిబి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురికి మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధ డిటిసి ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన మాట్లాడుతూ టిబి ని పూర్తిస్థాయిలో నివారించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి ఎం.ఎల్ హెచ్ పి సమత సూపర్వైజర్ జాకీర్ హుస్సేన్ పలువురుఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పార్టీ పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ

### అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణ సినారే కళాభవన్ లో బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలు, పట్టణాలను గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ పదవుల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అంజన్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కావున పదవులు ఆశించే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష ్యంగా కృషి చేయాలని కోరారు. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ కోసం కష్ట పడి పని చేసిన వారికి పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామాల, పట్టణాల, మండల వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



### వేకువజామున్నే పోలీసులు, జెసిబిలతో

# అత్యవసరంగా దాడి చేయాల్సిన అవసరమేముంది

◆ బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ

**ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు**

వేములవాడ, ప్రభాతవార్త.

పరాయి దేశంపై యుద్ధం చేసినట్లుగా వేకువజామున్నే పోలీసులు, జెసిబిలతో అత్యవసరంగా దాడి చేయాల్సిన అవసరమేముందని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు ప్రశ్నించారు. బుధవారం వేములవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేములవాడ పట్టణ ప్రధాన రహదారి విస్తరణలో నిర్వాసితుల పట్ల అధికారులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. ఏళ్ల తరబడి ఉన్న దుకాణాలు, నివాసాలు కోల్పోతున్న తరుణంలో మానవీయ కోణంలోనైనా కనీస గడువు కూడా ఇవ్వకుండా, దుకాణాల్లో సామగ్రి ఉండగానే ఎలాంటి పరిహారం ఇవ్వకుండా అధికారులు వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. రహదారి విస్తరణకు తాము వ్యతిరేకం కాదని తెలిపారు. వేములవాడ పురపాలక సంఘంలో మొదటి సమావేశంలో 30 వేల రూపాయల పరిహారం ఇస్తామని సమావేశం నిర్వహించిన అధికారులు ఇప్పుడు లేకపోగా, కనీసం ఎంత పరిహారం వస్తుందో తెలుసుకుందామంటే కార్యాలయాల్లో అధికారుల జాడ కనిపించపోగా నిర్వాసితులు తిరిగి బేజారు అయ్యారే తప్ప వారికి కనీస



సమాచారం కూడా ఇవ్వడంలో పూర్తిగా ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. ఒక్కరికి 11వేల రూపాయలు వస్తే మరొకరికి లక్ష 56వేల రూపాయలు ఎలా పరిహారం వచ్చిందని, ఇన్ని తేడాలు ఉన్నాయని, నిర్వాసితులు కోరినప్పటికీ ఎమ్మెల్యే ఒక్కసారి కూడా వారితో సమావేశం నిర్వహించి, చర్చించకుండా ఏకపక్షంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరుకు మద్దతు పలకడం, నిర్వాసితులను పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. రాజన్న ఆలయ విస్తరణకు సేకరించి 30 ఎకరాలు, పోచమ్మ ఆలయ విస్తీర్ణం సేకరించిన ఎకరంలో ఏ ఒక్కరూ కూడా బాధపడకుండా సమన్వయంతో సేకరించామన్న విషయం ప్రజలకు తెలుసునని అన్నారు. ఇప్పటికైనా నిర్వాసితులకు సరైన మద్దతు ధరను ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత..

మానకొండూర్, ప్రభాతవార్త :



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు టాక్టర్లను పట్టుకొని ఇసుక ట్రాక్టర్ ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు మానకొండూరు సిఐ సంజీవ్ బుధవారం తెలిపారు. మండల పరిధిలోని లింగాపూర్ శ్రీనివాస్ నగర్ గ్రామాల మానేరు వాగులో నుండి అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను కరీంనగర్ పట్టణానికి తరలిస్తుండగా ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు.

## కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ వేణు చేతులమీదుగా ఉచిత పాఠ్యపుస్తకాలను బుధవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేయడం జరుగుతుందని అదేవిధంగా అర్హత గల ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలు అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే మోడీ లక్ష్యం

ప్రభాతవార్త కోనరావుపేట:



పేదల సంక్షేమమే ప్రధానమంత్రి మోడీ లక్ష్యమని మండల బిజెపి అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు.కోనరావుపేట మండల బావుసాయిపేట గ్రామం లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల కు వివరించారు. అనంతరం పెద్దమ్మ గుడి ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరగొని సురేష్, బొల్లారం తిరుపతి ,బర్కం రమేష్, సురభి సురేష్ రావు, కర్నలకిట్టి స్వామి ,మామిడిపల్లి, లోకుర్తి శంకర్ పల్లిమక్త, జిన్నా రమేష్ , గుంటి పర్శరాములు, చెప్యాల శంకర్, ఎక్కలదేవి వేణు, అన్నబోయిని అభి , దాసరి అమృతి, దాసరి రవి, పంబల భద్రయ్య, చీటీ వినయ్, చిగుర్ల పర్సరాములు , చిగుర్ల ప్రవీణ్, గుంటి ప్రశాంత్, కర్నాల బాబు,ఆకుల సత్తయ్య , చిలుక ధర్మపురి ,అంగోత్ సంతోష్, లాలా రాకీ , సంభు శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపా ఆధ్వర్యంలో రేణుక మాత సంఘం నూతన కార్యవర్గంని కి సన్మానం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ పట్టణంలోని ఇటీవలే నూతనంగా ఎన్నుకున్న రేణుకా మాత గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని ఎల్లా గౌడ ప్రధాన కార్యదర్శి వెంగల శ్రీకాంత్ గౌడ్ సభ్యులను వేములవాడ పట్టణ గోపా అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రేణుక మాత సంఘాన్ని మరింత ముందు తీసుకెళ్లాలని సంఘం బలోపేతానికి కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి వికృతి లక్ష్మీ నారాయణ పట్టణ కార్యదర్శి కైరి లింగయ్య గౌడ్ సార నర్సయ్య గౌడ్,గౌరవ అధ్యక్షులుగా పులి రాజు గౌడ్ కోశాధికారి విక్కుర్తి అంజయ్య గౌడ్ మల్లేశం గౌడ్ బాల సాని తిరుపతి గౌడ్ పులి రాంగోపాల్ గౌడ్ గౌడ సభ్యులు, పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## మల్యాలలో వాహనాల తనిఖీ

చందుర్తి జూన్ 18 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు, కాగితాలు లేని వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేని వారికి జరిమానులు విధించారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలని మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పమన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిని కలిసి ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియామకం అయిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును బుధవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్‌రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజన్న ప్రసాదం అందజేసి, శాలువాతో సత్కరించారు.

## విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రభాతవార్త కోనరావుపేట:

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళ్లాలని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య మాజీ సర్పంచ్ కచ్చకాయల బాల్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం సుద్దాల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారంతోపాటు మెమొంటోలను సొంత ఖర్చుతో అందజేసి మాట్లాడారు విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇష్టంతో చదివినప్పుడు ఏదైనా సాధించవచ్చు అని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు కార్యక్రమంలో హెచ్ఎం మంజుల దేవి ఉపాధ్యాయులు మహేష్ రెడ్డి రవి గంగాధర్ కె మల్లయ్య భూమేష్ గోవర్ధన్ రెడ్డి తిరుపతిరెడ్డి శ్రీకాంత్ సంతోష్ నీరజ శ్రీనివాస్ తో పాటు ప్రజాప్రతినిధులు కాశవిని మహేష్ లక్ష్మి ఎర్రవెల్లి నాగరాజు విజయ్ ది దేవయ్య ఉప్పల గంగయ్య పల్లి బుచ్చి రాములు బంగాళా శ్రీనివాస్ మంగళగిరి శ్రీనివాస్ బుర్ర రమేష్ డి సామిల్ శంకర్ రెడ్డి బొడ్డు రమేష్ తదితరులు ఉన్నారు.



# తూచా తప్పకుండా ప్రోటోకాల్ నిబంధనలను పాటించాలి

-తూచా తప్పకుండా ప్రోటోకాల్ నిబంధనలను పాటించాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:



ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రోటో కాల్ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడు తూ,ప్రజా ప్రతినిధులు ఏ పార్టీతో ఉన్నారు అనే అంశంతో సంబంధం లేకుండా నిబంధనల ప్రకారం ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి తప్పనిసరిగా వారిని ఆహ్వానించాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అమలు చేసే ప్రోటోకాల్ రూపొందించే అంశంలో తప్పనిసరిగా అదనపు కలెక్టర్ సంతకం ఉండాలని అన్నారు.పెండింగ్ కోర్టుకేసులు,సమాచార హక్కు చట్టం దరఖాస్తుల వివరాలను కూడా అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమాన్ని గ్రామీణ స్థాయి లో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

సిపిఐ జిల్లా సెక్రటరీ తాండ్ర సదానందం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



కమ్యూనిస్టు ఉద్యమాన్ని గ్రామీణ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా సెక్రటరీ తాండ్ర సదానందం,రాష్ట్ర కౌన్సెల్ సభ్యులు గౌతం గోవర్ధన్, కమాన్‌పూర్ మండల సెక్రటరీ రాజారత్నం అన్నారు.సిపిఐ 4వ మహాసభల సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సెల్ సభ్యులు ప్రకాష్ అధ్యక్షతన బుధవారం యైటింక్లయిన్‌కాలనీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న కార్పొరేట్ ముద్ర, శ్రమిక హక్కులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పార్టీ పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వాణిజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం సిపిఐ నిలబడుతుందని వారు స్పష్టం చేశారు. సిపిఐ 4వ మహాసభలను విజయవంతం చేయాలని తీర్మానిస్తూ, స్థానికశాఖ సభ్యులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు నాయకులు జిగురు రవీందర్, శ్యాంసన్, గంధం సాంబశివ రావు, అన్నారావు,బుర్ర తిరుపతి, సూర్య, కొండ్ర సత్యనారాయణ, కుదుదుల సురేష్, మామిడి మహేందర్, బొట్ల సంపత్, శంకర్, రాజు, సాగర్,లింగయ్య, వెంకటేష్, రాజయ్య, శ్రీరాములు, రవీందర్, సంపత్, సారయ్య, మొగిలి, తిరుపతి తదితరులున్నారు.

## 20న బట్టుపల్లిలో పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయగ్రామ్ ఉత్కర్ష అభియాన్‌పై అవగాహన సదస్సు నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార:

ఈ నెల 20న మంథని మండలం బట్టుపల్లి పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం క్రింద పెద్దపెల్లి జిల్లాలో మంథని మండలం బట్టుపల్లిని ఎంపిక చేశామని అన్నారు.గిరిజన మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకంపై అవగాహన కల్పించుటకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులలో ఆధార్ కార్డు,ఆహార భద్రతకార్డు, ఆయుష్మాన్ భారత్‌కార్డు,కులసర్టిఫికెట్, జనధన్ బ్యాంక్ అకౌంట్ మొదలగు అర్హులకు అందించడం జరుగుతుందని అన్నారు.20న జరిగే పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ అవగాహన సదస్సును సంబంధిత గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మల్కాపూర్ చెరువు శుద్ధి

గోదావరిఖని, ప్రభాతవార్త:

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మినీ ట్యాంక్ బండ్ చెరువుగా గుర్తించిన మల్కాపూర్ చెరువును రామగుండం నగర పాలక సంస్థ అద్వర్యంలో శుద్ధి చేశారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది, స్వశక్తి మహిళలు కలిసి చెరువులో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. యంత్రాల సహాయంతో పూడిక తొలగించే పని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మెప్మా టిఎంసి మోనిక ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, సిఓలు, ఆర్‌పిలు, స్వశక్తి మహిళలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికై ఆరెల్లి మల్లేష్‌కు ఆత్మీయ సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌ఆర్ గార్డెన్‌లో జరిగిన టిడబ్ల్యూజే (ఐజెయు) ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు పెద్దపల్లి జిల్లా వార్త స్టాఫ్ రిపోర్టర్ ఆరెల్లి మల్లేష్‌ను సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, బందెల రాజశేఖర్, బందెల శ్రీనివాస్‌లు బుధవారం జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మల్లేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆరెల్లి మల్లేష్ ఎవరికి ఏ ఆపద వచ్చినా అన్నా అంటే నేనున్నానంటూ సహాయం చేసే మంచి మనసున్న వ్యక్తిని అన్నారు. ఇలాంటి వ్యక్తికి జిల్లా ఉపాధ్యక్షులుగా పదవి రావడం ఆనందంగా ఉందని తెలిపారు. మల్లేష్ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, భార్యా పిల్లలతో, సుఖసంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ఎల్లప్పుడూ ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

-జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి

-ఎరువులు, విత్తన దుకాణాల్లో తనిఖీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నకిలీఎరువులు, విత్తనాలు,పురుగుల మందులు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాల్లో వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు శ్రీనాథ్ , పెద్దపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిణి కాంతాల అలివేణితో కలిసి తనిఖీలు నిర్వహించారు. నకిలీ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు విక్రయించవద్దని, ఎక్కడైనా తనిఖీల్లో నకిలీ పట్టుబడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను విక్రయించాలని, లేదంటే దుకాణ దారులు, డీలర్‌లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ బోర్డులు, స్టాక్ రిజిస్టర్లు తూచా తప్పకుండా మెయింటెన్ చేయాలని, రైతులు కోరుకున్న విత్తనరకాలను, ఎరువులు, పురుగు మందులను ఇవ్వాలన్నారు. గడువు ముగిసిన, పురుగు మందులు, విత్తనాలు, ఎరువులను ఎప్పటికప్పుడు వెనక్కి తిరిగి పంపాలని సూచించారు. రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో నిర్వాహకుల వద్ద నుంచి రశీదు తప్పని సరిగా పొందాలని, అంతేకుండా పంట కాలం ముగిసే వరకు ఆ రశీదు భద్రపరచాలని సూచించారు.




## దొంగలు బాబోయ్...దొంగలు

వృద్ధురాలు మెడలో నుండి రెండున్నార తులాల బంగారం చోరీ

భయాందోళనలో గద్దలపల్లి గ్రామస్తులు

మంథని రూరల్,ప్రభాతవార్త:



మంథని మండలంలోని గద్దలపల్లి (ధర్మారం) గ్రామంలో బుధవారం తెల్లవారు జామున కందుకూరి లక్ష్మి బాయ్ (60) సంవత్సరాల ఇంట్లో నీద్రిస్తుండగా తెల్లవారుజామున 3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలో నుంచి రెండున్నర తులాల బంగారాన్ని లాక్కొని పారిపోయరు. లక్ష్మీబాయికి ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు ఉండగా రెండు సంవత్సరాల క్రితం కొడుకు మరణించాడు. ఆమె చిన్న కూతురుతో ఇంట్లో నివసిస్తుంది ఇటీవల చిన్న కూతురు బంధువుల ఇంటికి వెళ్ళింది. ఈ సంఘటనతో గద్దలపల్లి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు సంఘటన స్థలాన్ని మంథని పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నాటు సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

మంథని రూరల్ ,ప్రభాతవార్త:



మలహర్రావు మండలం ఆడవాళ్ళపల్లి, గాదం మొగ్గుళ్ళ పల్లి గ్రామాల నుండి మంథని మండలంలోని ఏక్లాస్పుర్ మంథని ప్రాంతాలకు చట్ట నిషేధ నాటు సారాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తు లను బుధవారం ఎక్సైజ్ పోలీసుల ఆరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంథని ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఏక్లాస్ పుర్ గ్రామ శివారులో వాహన తనిఖీలు మరియు రూటు వాచ్ నిర్వహించి ద్విచక్ర వాహనంపై నాటు సారాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను బానోతు శ్రీను, బానోతు ప్రతిభ లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 6 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోని వారిపై చట్ట ప్రకారం కేసును నమోదు చేశారు. తదుపరి నాటు సారాయి రవాణా కోసం ఉపయోగించిన ద్విచక్ర వాహనం హీరో స్ప్లెండర్ ఎ పి 15 పి 0377 ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. తనిఖీలలో ఎస్ ఐ సాయికుమార్, సిబ్బంది శ్రీను పాల్గొన్నారు.

## త్రీడీ ప్రింటింగ్ ఆధునికత పైన వర్క్ షాప్

మంథని , ప్రభాతవార్త :



విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సాంకేతిక అవగాహనను పెంపొందించడంలో భాగంగా మంథని పట్టణం జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో త్రీడి ప్రింటింగ్, ఇన్నోవేషన్ పై డ్రీమ్ స్ట్రాట్ రైజ్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. డ్రీమ్ స్టార్ట్ రైజ్ నుండి రాకేష్ బృందం ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో 55 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని త్రీడి ప్రింటింగ్ ఇన్నోవేషన్ కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి శిక్షణలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆధునిక సాంకేతికతల పైన అవగాహన పెంచేందుకు ఇంతగా ఉపయోగపడతాయి అన్నారు .

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**◗ తహశీల్దార్ వరందన్**

గొల్లపల్లి, ప్రభాతవార్త:

దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించటం జరుగుతుందని రైతులు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలన్నారు. మండలం లోని శ్రీరాముల పల్లెలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ వరందన్ పాల్గొన్నారు 86 భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.ఏ ఎం సి వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ఆద్వర్యం లో తహశీల్దార్ వరందన్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం లో ధరణి పోర్టల్ వల్ల ఎంతో మంది రైతులు భూ సమస్యల తో ఇబ్బంది పడ్డారని భూ సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందన్నారు.భూ సమస్యలు లేకుండా చెయ్యటమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశ్యం



అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనూష ,రెవెన్యూ సిబ్బంది,మాజి ఎంపిటిసి లంబదనవ్వ లక్ష్మణ్,డీలర్ రాజిరెడ్డి,కిష్టంపేట రమేష్ రెడ్డి,గడ్డం తిరుపతి రెడ్డి,సిరుముల తిరుపతి,బత్తిని సురేష్,బాలే తిరుపతి,పొన్నం రఘుపతి,నల్ల నరసింహారెడ్డి రైతులు ,గ్రామస్తులు పాల్గొన్నారు

## పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**

**బుర్ర రాములు గౌడ్**

పెగడపల్లి, ప్రభాతవార్త:



పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ ముగ్గుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేశామని, .అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ 15 నెలలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇచ్చి సొంతింటి కల నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, లింగంపల్లి మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు చాట్ల ప్రశాంత్, టౌన్ యూత్ అధ్యక్షులు వడ్లూరి ప్రవీణ్ కుమార్, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఐలేని వంశీధర్ రావు, మల్యాల ఎల్లయ్య పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ పలువురు నాయకులు పాల్గొన్నారు

## పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం

ధర్మపురి ప్రభాతవార్త:



ఇంటి పన్నులు భారీగా పెరగడంతో ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలు పన్నులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, పెంచిన ఇంటి పనులను వెంటనే తగ్గించాలని బి.ఆర్.ఎస్ నాయకులు బుధవారం మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ కు వినతి పత్రం అందించారు. గతంలో ఉన్న దానికంటే నాలుగు రెట్లు ఇంటి పన్నులు చెల్లించాల్సి వస్తుందని, దాంతో పేద మధ్యతరగతి కుటుంబాలకు పన్నుల భారం సమస్యగా మారిందని వినయం పత్రంలో పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి పెంచిన పన్నులను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సంగి సత్తమ్మ , వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, బిఆర్ఎస్ నాయకులు అయ్యోరి రాజేష్, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది పోన్ నంబర్ల మార్పు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గ్రామాలలో విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు ప్రస్తుతం ఉన్న విద్యుత్ అధికారుల పోన్ నంబర్ల స్థానం లో టి ఎస్ ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ అధికారులు, సిబ్బంది నూతన పోన్ నంబర్లు మార్పు చేసి సిబ్బందికి నూతన పోన్ నంబర్లు అందించినట్లు ఏ డి ఇ వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపల్లి ఏ డి ఇ 8712486290, ఏ ఇ గొల్లపల్లి 8712486307, ఏ ఇ చిల్వాకోడూర్ 8333923884, గొల్లపల్లి సబ్ స్టేషన్ 8712486311, మల్లన్నపేట సబ్ స్టేషన్ 87124 86284, చిల్వాకోడూర్ సబ్ స్టేషన్,8712486310, చెందోలి సబ్ స్టేషన్ 8332808363,శేఖల్ల సబ్ స్టేషన్ 8712486197,లైన్ ఇన్స్పెక్టర్ గొల్లపల్లి 8712486297,లైన్ మెన్ గొల్లపల్లి 8712486274,లైన్ మెన్ రాఘవపట్నం 8712486279,లైన్ ఇన్స్పెక్టర్ చిల్వాకోడూర్ 87124 86302,లైన్ ఇన్స్ పెక్టర్ శేఖల్ల 8712486233, లైన్ మెన్ వెనుగుమట్ల 8712486283 విద్యుత్ అధికారులు మారిన ఎల్లప్పుడూ వినియోగ దారులకు ఈ నంబర్లు అందుబాటులో ఉంటాయని వినియోగదారులు ఏదైనా విద్యుత్ సమస్యల పరిష్కారానికి సంప్రదించాలని ఏ డి ఇ వరుణ్ కుమార్ తెలిపారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**■ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి**

ఎండపల్లి,ప్రభాతవార్త:



అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయని,ఎవరు కూడా అధైర్య పడవద్దని,వారు తెలుపుతూ అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు,తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు,పిసిసి కార్యవర్గ సభ్యులు మండల అధ్యక్షులు శైలెంధర్ రెడ్డి సూచనల మేరకు గుల్లకోట,కొత్తపేట గ్రామాల్లో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, గుల్లకోట కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యదర్శులు కుమార్ గోమతి హౌసింగ్ ఏ ఈ గౌతమి,ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ సాయి, మార్కెటింగ్ డైరెక్టర్ ధ్యావ మహిపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య, గుల్లకోట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిసగోని సత్యం ఏఎంసీ వైస్ చైర్మన్ గొల్లె తిరుపతి,సీతా రామాంజనేయ దేవాలయ కమిటీ చైర్మన్ గోనె చంద్రారెడ్డి ,న్యాతారి రమేష్ గాజుల విజయ్,గెళ్ళు శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ధర్మారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుక్స్ పంపిణీ

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో ధర్మారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మరియు డాన్ టు డస్ ప్రోగ్రాంలో భాగంగా ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో సుమారు 110 మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు సుమారు 7000 రూపాయల విలువగల బుక్కులు పెన్నులు పంచినాము ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పోరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ సిరిపురం సత్యనారాయణ, మరియు వాసవి క్లబ్ పి ఎస్ టి లు పాల్గొని విజయవంతం చేసినారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు

**◗తహసిల్దార్ ఏ. అనిల్ కుమార్**

ఎండపల్లి, ప్రభాతవార్త:



భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ నిర్వహిస్తున్నామని భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు గ్రామ సభ కు ఆవిష్కృతంగా ఉన్న సమస్యలపై రైతులు లిఖితపూర్వకంగా దరఖాస్తులు సమర్పించారు. గ్రామ రెవెన్యూ పరిధిలో వివిధ సమస్యలపై మొత్తం 142 దరఖాస్తులు వచ్చాయని తహశిల్దార్ తెలిపారు.ప్రతి సమస్యను ఆన్లైన్ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, గిర్దవర్ అన్వేష్,జూనియర్ సహాయకులు, సిహెచ్ సాయి ,మహేష్ ,సుమలత రికార్డు అసిస్టెంట్ అనసూర్య, కంప్యూటర్ ఆపరేటర్లు సిహెచ్ కరుణాకర్, ఇ,శ్రీధర్,రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర క్రీడ పాఠశాలలో 4వ తరగతిలో చేరడానికి ప్రవేశ ఎంపిక పోటీలు

జూలపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ హాస్టల్ హకీంపేట,అదిలాబాద్, కరీంనగర్ లో 2025-26 కు గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి జూలపల్లి మండల స్థాయి ఎంపిక పోటీలను ఈ నెల 20వ తేదీన శుక్రవారం రోజున జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి సరస్వతి తెలిపారు.

## నూతన నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఏక్ పేడ్ మా కే నామ్ జిల్లా ఇన్‌ఛార్జిగా సొమారపు లావణ్య నియమితు లయ్యారు. అమ్మ పేరిట ఒక మొక్క నాటమంటూ గత సంవత్సరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జిగా సొమారపు లావణ్యను రాష్ట్ర కమిటీ నియమించింది. ఈ సందర్భంగా సొమారపు లావణ్య మాట్లాడుతూ జిల్లా ఇన్‌ఛార్జిగా తనను నియమించినందుకు రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలంతా చెట్లు పెంచేలా ప్రోత్సహించేందుకు అమ్మ పేరుతో ఒక మొక్క పేరిట ప్రత్యేక ప్రచారాన్ని జిల్లా మొత్తం పర్యటించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా అవగాహన కల్పిస్తామని అన్నారు.

# వేములవాడలో వేగంగా రోడ్డు విస్తరణ పనులు

- ముమ్మరంగా నిర్మాణాల కూల్చివేత
- రూ.47కోట్లతో రోడ్ల వెడల్పు పనులు
- 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం
- 80 ఫీట్ల వెడల్పుతో భవనాల కూల్చివేతలు

వేములవాడ, ప్రభాతవార్త:





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి వెడల్పు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రోడ్ల వెడల్పునకు ఎలాంటి అడ్డంకులు లేకుండా నష్టపరిహారం అందజేసి నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. నాలుగు రోజులుగా కొనసాగుతున్న నిర్మాణాల కూల్చివేత పనులు వేగవంతం చేశారు. మొత్తం 240 మందికి పైగా నిర్వాసితులు ఉండగా, అందులో 100కు పైగా చెక్కులను కలెక్టర అందజేశారు. కొంత మంది రోడ్డు వెడల్పు పనులను సవాలు చేస్తూ కోర్టును ఆశ్రయించారు. కోర్టును ఆశ్రయించిన బాధితుల నష్టపరిహారాన్ని కోర్టులో ప్రభుత్వం డిపాజిట్ చేసింది. కోర్టును ఆశ్రయించిన నిర్వాసితుల భవనాలను వదిలి పెట్టి పరిహారం తీసుకున్న భవనాలను కూల్చివేస్తున్నారు. దుకాణాల సముదాయాల్లో వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులు, నివాసాలు ఉన్న వారు ఖాళీ చేసి మరోచోటికి వెళ్లారు. కొందరు స్వచ్ఛందంగా ఖాళీ చేయగా, మరికొందరు అధికారుల ఒత్తిడితో ఖాళీ చేశారు. రోడ్డు మధ్యలో నుంచి 45 ఫీట్ల వెడల్పు ఆధారంగా మార్కింగ్ చేసి జెసిబిల సహాయంతో కూల్చుతున్నారు.

### ◆ 50 ఏళ్లుగా ఆగిపోయిన రోడ్డు విస్తరణ పనులు

వేములవాడ బ్రిడ్జీ నుంచి రాజన్న ఆలయ ప్రధాన ద్వారం వరకు పనులు దాదాపుగా 50 ఏళ్ల నుంచి ఆగిపోతూనే ఉన్నాయి. గత ప్రభుత్వం కూల్చివేస్తామని చెప్పిన పనులు మొదలు కాలేదు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగానే గెలిచిన ఏడాదిన్నరకే రోడ్డు వెడల్పు పనులు మొదలు పెట్టారు. కొందరు రోడ్డు వెడల్పు పనులను స్వాగతించిన నిర్వాసితులలో కొంత మంది బాహాటంగానే వ్యతిరేకిస్తూ వస్తున్నారు. భవనాలు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం వెంటనే చెక్కులను అందజేసింది. 47 కోట్లతో బ్రిడ్జీ నుంచి ఆలయం వరకు పనులు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టుదలతో రోడ్డు వెడల్పు పనులకు మోక్షం కలగడంతో ఏళ్ల నాటి కల నెరవేరిందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

### ◆ గత కొన్నేళ్లుగా ట్రాఫిక్ ఇబ్బందులు...

వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చే భక్తులతో ఇరుకుగా ఉన్న రోడ్ల వల్ల పట్టణ ప్రజలతోపాటు భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోడ్లు ఇరుకుగా ఉండటంతో ఈ రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఉండేవి. ఈ సమస్యల పరిష్కారం కోసం రోడ్డు విస్తరణ చేపట్టాలని గతంలో నిరాహార దీక్షలు వినతి పత్రాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాఇ. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టి రోడ్డు వెడల్పు పనులు షురూ చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పడిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ◆ రహదారి విస్తరణతో వేములవాడ మరింత అభివృద్ధి...

బ్రిడ్జీ నుంచి ఆలయం వరకు రోడ్ల వెడల్పు పనులు పూర్తి అయితే ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది. రోడ్డు విస్తరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 2013 భూసేకరణ ప్రకారం వేగవంతం చేసి బాధితులకు పరిహారం అందజేయడంతో పనులు చకచక కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి ఎంతో ఉంది. వెడల్పు పూర్తి అయిపోతే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మరింత సమర్థవంతంగా
# అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించాలి

- పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సంక్షేమ శాఖ పని తీరుపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మరింత సమర్థవంతంగా అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్ వాడి కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ లేని అంగన్ వాడి కేంద్రాల జాబితా సిద్ధం చేసి వెంటనే టాయిలెట్స్ నిర్మించాలని, అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు సంబంధిత పౌష్టికాహారం తప్పనిసరిగా అందేలా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల తల్లిదండ్రులతో ప్రతి నెలా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పెట్టి బరువు, ఎత్తు ఎంత ఉంది ,ఎటువంటి పౌష్టిక ఆహారం అందిస్తున్నాం, విద్య ఎలా అందుతుంది వాటి అంశాలను వివరించాలని కలెక్టర్ తెలిపారు. సఖీ సెంటర్ వద్ద సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల రికార్డులు పకడ్బందీగా మెయిన్టెన్ చేయాలని, అంగన్వాడీ తర్వాత వారు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ స్టేడియం కోసం
# స్థలాన్ని పరిశీలించి జిల్లా కలెక్టర్

చందుర్తి జూన్ 18 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామములో క్రీడా ప్రాంగణం లో క్రికెట్ స్టేడియం కొరకు ప్రభుత్వ భూమిలో 6 ఎకరాల వరకు క్రికెట్ మైదానం కోసం స్థలాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం స్థల పరిశీలన చేశారు, ఈ క్రికెట్ స్టేడియం ను తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం జరగనుంది, ఇందుకోసం క్రీడ స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు, అలాగే ఈనెల 20వ తేదీన సిరిసిల్ల పట్టణంలో రాజీవ్ నగర్ సిరిసిల్ల మినీ స్టేడియంలో ఆర్చెరీ అకాడమీ ప్రారంబోత్సవం జరుగనుందని, ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్పోర్ట్స్ చైర్మన్ చైర్మన్ శివసేన రెడ్డి,తెలంగాణా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి హాజరవుతున్నట్లు జిల్లా క్రీడల అధికారి రాందాస్ తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీధర్, మండలాధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులకు అందని విద్య

- ◆ మూతపడిన ప్రభుత్వ పాఠశాల
- ◆ చదువుల కోసం ఇబ్బందులు పడుతున్న పిల్లల తల్లిదండ్రులు

ప్రభాత వార్త కొనరావుపేట:



గిరిజనులకు అందని విద్య మారుమూల తండాలో ప్రభుత్వ పాఠశాల మూత పడడంతో గిరిజనుల పిల్లలు చదువు కోసం ఇబ్బందులు పడుతున్నారు. కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండాలో ప్రభుత్వ పాఠశాల గత ఆరు సంవత్సరాల క్రితం మూతపడింది. అప్పటినుండి చదువు కోసం పిల్లల తల్లిదండ్రులు బావుసాయి పేట తోపాటు వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. గోవిందరావుపేట తండాలో సుమారు గిరిజన విద్యార్థులు 50 మంది విద్యార్థులు ఉన్నారు గోవిందరావుపేటలో తరగతి వరకు చదువు నేర్చుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని వసతులు కల్పించారు. గత సర్పంచ్ రజిత జగన్ నాయక్ తిరిగి ప్రారంభించి విద్యను అందించాలని ప్రయత్నించిన సాధ్యం కాకపోవడంతో విద్యార్థులకు చదువు కోసం ఇబ్బందు తప్పడం లేదు ఈ మధ్యనే ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాటలో ఉపాధ్యాయులు గోవిందరావుపేట తండాకు వెళ్లి విద్యార్థులను బావు సాయి పేట ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు కానీ పిల్లల తల్లిదండ్రులు గోవిందరావుపేట ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. బావుసాయి పేటకు పంపించాలంటే సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోవిందరావుపేట ప్రభుత్వ పాఠశాల మూత పడడంతో పాఠశాల భవనాన్ని గ్రామపంచాయతీకి వాడుకుంటున్నారు. అందులోనే గ్రామపంచాయతీ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాధికారి స్పందించి గోవిందరావుపేట తండాలోని ప్రభుత్వ పాఠశాలను పునః ప్రారంభిస్తే విద్యార్థులను పంపిస్తామని గోవిందరావుపేట గిరిజనులు తెలుపుతున్నారు ప్రభుత్వం కలెక్టర్ వెంటనే మా గ్రామంలో పాఠశాల పూన, ప్రారంభించాలని గిరిజనులు కోరుతున్నారు

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకై పోటీలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు క్రీడా పాఠశాలలు ఉన్నాయని, వాటిల్లో ప్రవేశం పొందడం వల్ల మంచి క్రీడాకారులు తయారవుతారని అన్నారు. ప్రతి మండలంలో ఎంపికైన వారిని జిల్లా స్థాయిలో పోటీలు పెట్టి ఎంపిక చేస్తారని, చివరికి రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారికి ప్రవేశం లభిస్తుందని అన్నారు. రెండు రోజులపాటు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న పిల్లలు పోటీలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి పిడి చిరుత, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, పి. ప్రవీణ్ కుమార్, కే. రేణుక, డి. సత్యానందం, టి. భాగ్యలక్ష్మి, సొల్లు అనిల్ కుమార్ పాల్గొన్నారు.